DVR & Dr. HS
MIC College of Technology
AUTONOMOUS
(Approved by AICTE & Permanently Affiliated to JNTUK, Kakinada)
Kanchikacherla - 521180, NTR Dist., A.P., India
Phones : 08678 - 273535 / 94914 57799 / 73826 16824
E mail: office@mictech.ac.in, Website: www.mictech.edu.in

Accredited by NAAC With Grade A+
ISO 9001:2015 Certified Institute

# ప్రెస్ నోట్

తేది: 10. 01. 2026

## మిక్ కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

స్థానిక మిక్ కళాశాల, కంచికచర్లలో ఐసీఈ విభాగం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని సంబరాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ డా. టి. వంశీ కిరణ్ తెలిపారు.

సంబరాల్లో భాగంగా భోగి మంటలు, పాల పొంగులు, భోగిపళ్లు, కోలాటం, శాస్త్రీయ మరియు రెట్రో నృత్య ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల ద్వారా భారతీయ సంప్రదాయాలు, సంస్కృతి పట్ల యువతలో అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సాంస్కృతిక వికాసానికి ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. అలాగే, స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని కళాశాలలో స్టూడెంట్స్ యూత్ పార్లమెంట్‌ను నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల సీఈఓ డి. పాండురంగా రావు, మేనేజ్మెంట్ మెంబర్ ఎమ్. సుహాస్, ప్రిన్సిపాల్ డా. టి. వంశీ కిరణ్, ఐసీఈ కోఆర్డినేటర్ టి. జయశ్రీ, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

DVR & Dr.HS MIC COLLEGE OF TECHNOLOGY
Kanchikacherla
Pin 521180
Ph:273535

10/01/2026

(డా. టి. వంశీకిరణ్)
ప్రిన్సిపాల్
Principal
DVR & Dr. HS MIC College of Technology
Kanchikacherla, NTR District

Contact:
T Jayasree
95538 19457


MIC College of Technology


MIC College of Technology

